హయత్ భక్షి బేగం మసీదులో రంజాన్ ప్రార్థనల్లో ముస్లింలు



ఉజాలేషా ఈద్గాలో ప్రార్థన చేస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల



సరూర్‌నగర్ ఈద్గా వద్ద పార్థనలు చేస్తున్న ముస్లింలు



ఈద్ ముబారక్

సామూహిక ప్రార్థనలతో కిటకిటలాడిన ఈద్గాలు, మసీదులు



రంజాన్ పండుగను పురస్కరించుకొని సంప్రదాయ వస్త్రధారణలో ఓ కుటుంబం



రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పర్వదినాన్ని సోమవారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఎల్‌బీనగర్, మలక్‌పేట్ జోన్ల పరిధిలోని ఉద్గాలలో ఉదయం సామూహిక ప్రార్థనలు జరిగాయి. అదే విధంగా మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సరూర్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న ఈద్గా వద్ద ఎల్‌బీనగర్ ఏసీపీ కృష్ణయ్య, రాచకొండ స్పెషల్ బ్రాంచి ఏసీపీ రవీందర్‌రెడ్డి పర్యవేక్షించారు.

– ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ బృందం



మలక్‌పేటలో ముస్లిం యువకుడికి రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న హిందూ యువకులు



రంజాన్ ప్రార్థనలో పాల్గొన్న ఏసీపీ కృష్ణయ్య, రవీందర్‌రెడ్డి





సరూర్‌నగర్ మినీట్యాంక్ బండ్ వద్ద రంజాన్ ప్రార్థనల బందోబస్తులో పాల్గొన్న పోలీసు అధికారులు, ఈద్గా వద్ద పోలీసుల రక్షణ చర్యలు



ఆర్‌కేపురంలో జీహెచ్‌ఎంసీ కార్మికులకు రంజాన్ సందర్భంగా బట్టలు పంపిణీ చేస్తున్న మొహమ్మద్ జహంగీర్ ఫాతిమా



ఎమ్మెల్యే బలాలను ఆలింగనం చేసుకుంటూ..



సంప్రదాయ వస్త్రధారణలో ఓ కుటుంబ సభ్యులు





రంజాన్ పురస్కరించుకొని ఒకరినొకరు కలుసుకుని శుభాకాంక్షలు తెలుపుకుంటున్న యువకులు



సరూర్‌నగర్ ఈద్గాలో ప్రార్థనలు



ముస్లిం మత పెద్దలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న కాంగ్రెస్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి



ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



ముసారంబాగ్‌లో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌ను సన్మానిస్తున్న ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి సోహేల్



సరూర్‌నగర్ ఈద్గా వద్ద ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న జీహెచ్‌ఎంసీ ఫ్లోర్ లీడర్ దర్పెల్లి రాజశేఖర్‌రెడ్డి

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్లలో కూరగాయల ధరల కిలో రూపాయల్లో... టమోటా రూ.17, వంకాయ రూ.23, బెండ రూ.40, పచ్చిమిర్చి రూ.50, కాకరకాయ రూ.45, బీరకాయ రూ.45, కాలిఫ్లవర్ రూ.18, క్యాబేజీ రూ.11, క్యారెట్ రూ.23, దొండ రూ.35, ఆలుగడ్డ రూ.25, ఉల్లిగడ్డ రూ.26, గోకరకాయ రూ.45, దోసకాయ రూ.23, సొరకాయ రూ.09, పొట్లకాయ రూ.18, అరటికాయ రూ.10, చిక్కుడుకాయ రూ.50, చామగడ్డ రూ.40, మునగ రూ.28, కందగడ్డ రూ.70, బీట్‌రూట్ రూ.21, కీర రూ.23, బీన్స్ రూ.65, క్యాప్సికమ్ రూ.45లుగా ఉన్నాయి. గమనిక: ఈ ధరలు మంగళవారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

షిర్డీసాయినగర్‌కాలనీ నూతన కమిటీ



హస్తినాపురం షిర్డీసాయినగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ కార్యవర్గం

హస్తినాపురం: హస్తినాపురం డివిజన్ పరిధిలోని షిర్డీసాయినగర్ కాలనీ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం సోమవారం కాలనీ సంక్షేమ సంఘం భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని సర్వసభ్య సమావేశ ంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ సంక్షేమ సంఘం చైర్మన్‌గా బి.నర్సింహను నాలుగోసారి ఏకగ్రీవంగా కాలనీవాసులు ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా కె.రఘునందన్‌రావు, ప్రధాన కార్యదర్శిగా ఎస్.నాగేశ్‌గౌడ్, కోశాధికారిగా టి.గోవింద్, ఉపాధ్యక్షులుగా కె.అనంతరెడ్డి, కె.వెంకటేశ్వర్లు, ఎస్. నరేశ్‌చారి, సలహాదారులుగా డి.దినకర్‌రావు, టి.దుర్గాదాస్, కె.వెంకటేశ్‌గౌడ్, టి.నారాయణలను కాలనీవాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వ్యక్తి అదృశ్యం



విజయ్‌కుమార్ (ఫైల్)

నాగోలు: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన నాగోలు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక నాగూర్‌కు చెందిన విజయ్ కుమార్, నీలిమ భార్యాభర్తలు. ఇద్దరు కొత్త కాలం క్రితం నాగోలులోని జైపురికాలనీకి వచ్చి అక్కడ నివాసం ఉంటున్నారు. విజయ్‌కుమార్ 4 చక్రాల తోపుడు బండిపై స్వీట్ కార్న్ వ్యాపారం చేస్తున్నాడు. గత నెల 30వ తేదీన విజయ్‌కుమార్ స్వీట్‌కార్న్ కొనుగోలు చేయడానికి వెళ్లాడు. కాని అతను ఇంటికి తిరిగి రాలేదు. దీంతో ఆందోళనకు గురైన భార్య సోమవారం నాగోలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పారిశ్రామికవాడలో అగ్ని ప్రమాదం

మల్లాపూర్: నాచారం పారిశ్రామికవాడలోని ఆరిజన్ కంపెనీ స్క్రాప్ గొడెన్‌లో సోమవారం ఉదయం స్వల్ప అగ్ని ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా మంటలు, దట్టమైన పొగరావడంతో చుట్టు పక్కలవారు ఆందోళనకు గురయ్యారు. హుటాహుటిన ఘటనా స్థలానికి ఫైర్ ఇంజన్లు చేరుకుని సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. దీంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

4న అభయ గణపతి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

చిక్కడపల్లి: త్యాగరాయ గానసభ ప్రాంగణంలో అభయ గణపతి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు వీఎస్ కళా జనార్దనామూర్తి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ... ప్రముఖ రచయిత పురాణపండ శ్రీనివాస్ సూచన మేరకు శృంగేరి పండితుల సమక్షంలో ఈ మహోత్సవం జరుగుతుందన్నారు. కృష్ణశిలతో నిర్మితమైన ఆలయంలో రూపుదిద్దుకున్న రెండున్నర అడుగుల ఆభయ గణపతికి పండితులు ప్రాణప్రతిష్ఠ చేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ప్రోత్సహించిన కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, విశ్రాంత ఐఏఎస్ అధికారి కేవీ రమణాచారి, కిమ్స్ ఆసుపత్రిల చైర్మన్ బొల్లినేని కృష్ణయ్య, ప్రముఖ రచయిత పురాణపండ శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

బీసీ కుల సంఘాలతో ముఖ్యమంత్రి చర్చలు జరపాలి

ముషీరాబాద్: రిజర్వేషన్ల అంశంపై బీసీ కుల సంఘాలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్చలు జరపాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కోరారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. బీసీ బిల్లు అసెంబ్లీలో పాసై చట్టం చేశారన్నారు. బీసీ బిల్లు అమలు చేయడంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నందున లోతుగా చర్చించి అమలు కోసం పగడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. రెండు బిల్లులు ఉన్న అఖిల పక్షం రిటైర్డ్ జడ్జిలు, బీసీ సంఘాలతో చర్చలు జరపాలన్నారు.

రాష్ట్రానికి స్థానికత ఉద్యోగులను రప్పించాలి

మల్కాజిగిరి: తెలంగాణ స్థానికత ఉండి ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న ఉద్యోగులను రాష్ట్రానికి రప్పించాలని తెలంగాణ, ఏపీ ఉద్యోగుల సంఘం నాయకులు ఎమ్మెల్సీ కోదండరాంకు వినతిపత్రం అందజేశారు. సంఘం నాయకులు డాక్టర్ శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, సుధాకర్ మాట్లాడుతూ.. జిల్లా, మల్టీజోనల్, జోనల్ స్థాయిలో అంతర్రాష్ట్ర బదిలీలు జరిగిన తర్వాత మిగిలిన ఖాళీలను ఏపీలో పనిచేస్తున్న ఉద్యోగులను రప్పించేందుకు సీఎం దృష్టికి సమస్యను తీసుకెళ్లాలని కోరామన్నారు. గత 11 ఏళ్లుగా చాలా ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పటికైనా సమస్య పరిష్కారం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఇరు రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలు, జీవోలు జారీచేశారని సీఎం చొరవ చూపితే సమస్య పరిష్కారమవుతుందన్నారు.

‘బీకేఎస్ గ్రౌండ్ ఆట స్థలంగానే ఉంటుంది’



సీఆర్ ఎన్‌క్లేవ్‌కాలనీలో కమ్యూనిటీహాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్: జాతీయ నాయకుడిగా చలామణి అవుతున్న రాజకీయ నేత జిల్లా ఇన్‌చార్జి మంత్రితో ప్రారంభింపజేస్తామని ఏడాదైనా పార్కులను అందుబాటులోకి తీసుకురాకుండా జాప్యం చేస్తున్నారని.... తాళాలు పగులగొట్టి పార్కులను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తానని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి స్పష్టం చేశారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి సీఆర్‌ఎన్‌క్లేవ్‌లో రూ.22లక్షలతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను కాలనీవాసులు సొంత నిధులతో నిర్మించిన కాలనీ కమాన్‌ను ఆయన సోమవారం ప్రారంభించారు.

◆ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాలనీవాసులు ఐకమత్యంతో కమ్యూనిటీహాల్, కమాన్‌ను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని అన్నారు. వనస్థలిపురంలో పార్కులు అధికంగా ఉన్నాయని, పిల్లలు ఆడుకునేందుకు మైదానాలు సరిగాలేవని అన్నారు. బీకేఎస్ గ్రౌండ్‌ను అవగాహన లోపంతో కొందరు పార్కుగా చేద్దామని యత్నిస్తున్నారని బీకేఎస్ గ్రౌండ్ ఆట మైదానంగానే ఉంటుందని స్పష్టం చేశారు.

సహారా రోడ్డు విస్తరించాల్సిన అవసరం ఉంది..

కామినేని నుంచి సుష్మ వరకు సహారా రోడ్డు నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతోందన్నారు. రోడ్డు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. కొందరు రాజకీయ

> ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

స్వార్థంతో ఆటు, ఇటు కాకుండా ప్రకటనలు చేస్తున్నారని మండిపడ్డారు. అన్ని రాజకీయ పార్టీలు రోడ్డు విషయంలో తమ విధానం ప్రకటించాలన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేరుస్తానన్నారు.

త్వరలో మరో స్విమ్మింగ్‌పూల్...

జీహెచ్‌ఎంసీ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో ప్రభుత్వంచే నడుస్తున్న మూడు స్విమ్మింగ్‌పూల్‌లు ఒక్క ఎల్‌బీనగర్ నియోజకవర్గంలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం రెండు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, మరొకటి త్వరలోనే అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, నాయకులు పోచబోయిన జగదీష్‌యాదవ్, టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్‌రెడ్డి, రుద్రయాదగిరి, కాలనీవాసులు బిక్షంరెడ్డి, రవీందర్‌రావు, నర్సిరెడ్డి, భాస్కర్, వెంకట్‌రెడ్డి, లింగారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్విమ్మింగ్ పూల్ ప్రారంభం

డివిజన్ హయత్‌నగర్ పరిధిలోని కొలను శివారెడ్డినగర్‌కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన డాల్ఫిన్ స్విమ్మింగ్‌పూల్‌ను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.

పారా త్రోబాల్‌లో భారత్‌కు రజతం



మన్సూరాబాద్: మార్చి 28 నుంచి 30 వరకు కాంబోడియా దేశంలో నిర్వహించిన మొదటి పారా త్రోబాల్‌లో భారత్ రజత పతకం సాధించిందని జట్టు సభ్యుడైన గోనే చింటూరెడ్డి తెలిపారు. ఎనిమిది దేశాలు పాల్గొన్న ఈ పోటీల్లో రజతం కొసం భారత్, మలేషియా జట్లు తలపడగా మొదటి మూడు రౌండ్లతో భారత్ జట్టు విజయంతో రజత పతకం సాధించిందని పేర్కొన్నారు. పారా త్రోబాల్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ అల్బర్ట్ ప్రేమ్‌కుమార్ జట్టు సభ్యులను అభినందించారని తెలిపారు.

ఆవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలి



బాలకృష్ణ గురుస్వామికి స్వాగతం పలుకుతున్న కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్

నాగోలు: ఆవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని బాలకృష్ణ గురుస్వామి కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేస్తున్న సోమవారం కొత్తపేటకు చేరుకున్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ గురుస్వామికి కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సుందర్ నారాయణ, ఠాకూర్ అక్షయ్ సింగ్, ఠాకూర్ అశ్విన్‌సింగ్, శ్రీనివాస్‌రెడ్డి, కొత్త తిరుమల, వెంకట్‌రెడ్డి, తోట మహేందర్ యాదవ్, వీరారెడ్డి, శ్రవణ్‌గౌడ్, శివ నేత తదితరులు పాల్గొన్నారు.

ప్రాచీన కళలను కాపాడుకోవాలి

కాచిగూడ: ప్రాచీన కళలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు వక్తలు అన్నారు. ఉగాది పండుగను పురస్కరించుకొని సంచలన స్కూల్ ఆఫ్ డాన్స్ ఆధ్వర్యంలో వసంతోత్సవం పేరిట సోమవారం కూచిపూడి నృత్య ప్రదర్శన యాంపీ థియేటర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సంస్కార భారతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కేవీవీ శర్మ, సంస్థ అధ్యక్షురాలు పద్మ కళ్యాణ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన పలు సంగీత, నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ప్రొటోకాల్ పంచాయితీ.!

- ఒకే పనికి ముగ్గురు టెంకాయలు కొట్టి ప్రారంభోత్సవం
- ఎవరి టెంకాయ వారిదే... అయోమయంలో కాలనీవాసులు



సీఆర్ ఎన్‌క్లేవ్ కాలనీలోని కమ్యూనిటీహాల్‌ను ప్రారంభించిన ఎంపీ ఈటలను సన్మానిస్తున్న స్థానికులు

మన్సూరాబాద్: ఒకే పనికి ముగ్గురు ప్రజాప్రతినిధులు వేర్వేరు సమయాల్లో హాజరై టెంకాయలు కొట్టి ప్రారంభోత్సవాలు చేశారు. ఎవరి టెంకాయ వారే కొట్టుతుండటంతో కాలనీవాసులు అయోమయంలో పడ్డారు. వివరాల్లోకి వెళితే... మన్సూరాబాద్ డివిజన్ సీఆర్ ఎన్‌క్లేవ్‌కాలనీలో రూ.22లక్షలతో నిర్మించిన కమ్యూనిటీహాల్ ప్రారంభోత్సం సోమవారం చేపట్టారు. ముందుగా నిర్ణయించిన సమయానికి ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి శిలాఫలకం ప్రారంభం చేసి టెంకాయ కొట్టారు. అనంతరం మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి మరోసారి టెంకాయ కొట్టి కమ్యూనిటీహాల్‌ను ప్రారంభించారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మరోసారి టెంకాయ కొట్టి కమ్యూనిటీహాల్‌ను ప్రారంభించారు. ఒకే రోజు వివిధ సమయాల్లో ముగ్గురు ప్రజాప్రతినిధులు హాజరై మూడు సార్లు టెంకాయలు కొట్టి మూడు సార్లు ప్రారంభించడంతో డివిజన్ ప్రజలు అయోమయానికి గురయ్యారు.

మన్సూరాబాద్‌లో కొనసాగుతున్న పంచాయితీ..

కొంతకాలంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డిల మధ్య ప్రోటోకాల్ పంచాయితీ కొనసాగుతోంది. కాలనీవాసులు ముందస్తు సమాచారం ఇస్తున్నప్పటికీ ప్రజాప్రతినిధులు కార్యక్రమానికి గైర్హాజరై కాలనీవాసులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ‘జీహెచ్‌ఎంసీ నిధులు కాబట్టి నేనే టెంకాయ కొడతానని.. నేను నిర్ణయించిన సమయానికే ఎమ్మెల్యే హాజరై ప్రారంభించాలని’కార్పొరేటర్ పేర్కొంటున్నారు. ‘ఎమ్మెల్యేగా నాకే ఎక్కువ అధికారాలుంటాయని.. రాష్ట్రంలోనే అతిపెద్ద నియోజకవర్గమైన ఎల్‌బీనగర్‌లో అభివృద్ధి పనులు ఎక్కువగా ఉంటాయని... సమయం నిర్ణయం తమకు అనుకూలంగా ఉండాలని’ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వాదిస్తున్నారు. ఇద్దరి మధ్య ప్రోటోకాల్ పంచాయితీ కాస్తా... పెరిగి ఎవరి ఇష్టమైన సమయంలో ఎవరి టెంకాయ వారే కొట్టుకుని ప్రారంభోత్సవాలు చేస్తుండటం చర్చనీయాంశమవుతోంది. ఈ ప్రోటోకాల్ పంచాయితీ ఎంత వరకు వెళ్తుంతో చూడాలి. సంబంధిత అధికారులు మాత్రం ఎవరి ప్రారంభోత్సవాలకు రాకుండా దూరంగా ఉంటున్నారు.